# 6

# వివేకము గలిగినవారైయుండి మిమ్ములను యోగ్యులుగా అలంకరించుకొనుడి (1 పేతురు 3:1-7)

ఈ నవయుగంలో స్త్రీ, పురుష లింగ తారతమ్యమును గురించి ఎంత ఉగ్రంగా వాదించినా స్త్రీలు ఓడిపోయి, పురుషులు గెలవటం విచిత్రమైన సంగతి. స్త్రీ పురుషులు "సమానమైనవారుకారు." స్త్రీలు పిల్లలు కనడం, మరియు పురుషులు యుద్ధమునకు పోవడం అనేది నిత్య సత్యం. సమానత్వం పేరుతో మనం స్త్రీలను యుద్ధానికి పంపించవచ్చు, కానీ పురుషులు పిల్లలను కనలేరు. ప్రకృతిపరమైన, అసమానతలు సాంఘీకంగా స్త్రీ పురుషులకు అనుగుణంగా పని చేయవు. ఉదాహరణకు, మానసిక వత్తిడి వలన లేదా శారీరక బలహీనత వలన కానీ పురుషులు స్త్రీలకంటే ముందుగా చిన్న వయస్సులో చనిపోతుంటారు. సమాజము మరియు ప్రకృతి స్త్రీ పురుషులకు భిన్నమైన అసమానమైన బాధ్యతలనుంచాయి. "స్త్రీ పురుషుల నడుమ పోరాటానికి" ఇటువంటి అసమానతలను ఉపయోగించడం వెర్రితనము.

పురుషుడు పురుషుడుగాను, స్త్రీ స్త్రీగాను నిర్వహించవలసిన భాధ్యతలను చట్టములను ఏర్పరచడం వలనగానీ, మనుష్యులలో మార్పును కలిగించుట వలన గానీ తొలగించలేం. చుట్టూ ఉన్న ప్రపంచముతోను, ఇతరులతో కలిగియున్న సంబంధములోను, ప్రతి ఒక్కరు తమకు ప్రత్యేకించబడిన పాత్రను పోషించవలసిన వారైయున్నారు. పరస్పరం గౌరవమిచ్చుట అను విషయంలో భావోద్వేగాల మరియు మానసిక వ్యత్యాసాలను అంగీకరించడమే అనుసరించదగ్గ మార్గమని పేతురు తన పత్రిక చదువు వారికి సూచించెను.

**సాధువైనట్టియు మరియు మృదువైనట్టియునైన అంతరంగ అలంకారము (3:1-4)**

పేతురు మొదట స్త్రీలను ఉద్దేశిస్తూ 3:1-6 వచనాలు వ్రాసాడు, తరువాత 3:7 నందు పురుషులను ఉద్దేశిస్తూ వ్రాసాడు. అసమానతల యొక్క పరిమాణం చాలా స్పష్టమైనది, కానీ ఈ అసమానతలు ఎవరికి ఉపకారంగా ఉంటాయి అనే విషయం నిర్ణయించడం సులభంకాదు. ఒకవేళ మనం దేవుని యొక్క ఆజ్ఞలను నిర్బంధకాలుగా పరిగణించి మరియు భారమైనవిగా ఆలోచించడానికి ఇష్టపడితే మనము బహుశ పేతురు యొక్క ఆలోచనలు పక్షపాతంగా పురుషునికి అనుకూలమనే ముగింపునకు వస్తాము. మరొక వైపు, వాక్యములు దైవిక సలహాలుగా పరిశుద్ధాత్మ ద్వారా ఎవరికైతే ఇవ్వబడినవో వారి మేలు కొరకు అని అంగీకరించినట్లయితే మనము పేతురు స్త్రీలకు అనుకూలంగానే ఉన్నాడనే ముగింపునకు వస్తాము. స్త్రీలకు ఆయనిచ్చిన సూచనలను నాలుగు అంశాలుగా సంగ్రహించవచ్చు.

**లోబడి ఉండటం**

"అటువలె స్త్రీలారా! మీరు మీ స్వపురుషులకు లోబడియుండుడి ..." (3:1) అని

పేతురు ప్రారంభించాడు. పూర్వం, పేతురు ఈ క్రైస్తవులను మనుష్యుల అధికారానికి లోబడియుండవలనని చెప్పెను (2:13), మరియు దాసులు తమ యజమానులకు లోబడి యుండవలనని చెప్పెను (2:18), "అటువలె" అను మాట ఇంతటి క్రితం వాక్యములోను మరియు పేతురు ఇప్పుడు స్త్రీలకు చెప్పుచున్న హెచ్చరికలకును మధ్య ఆలోచనను పెంపొందింపచేయుటలో ఆసక్తినిస్తుంది. విధేయత అనునది జీవితంలో భాగం. ఏదైనా పనిలో ఒకరికంటే ఎక్కువమంది పాల్గొని ఉంటే ఖచ్చితంగా ఒకరు వారిపై అధికారము కలిగియుండవలెను. అధికారంలో ఉంచబడిన వాడు మంచి వ్యక్తి అయివుండవచ్చు, కాకపోవచ్చు. కానీ ఎటువంటి సూచనలు లేకుండా ఉండుటకంటే, మరొక వ్యక్తి లేక ఇంకొక వ్యక్తి నిర్దేశమును కలిగి ఉండుట మంచిది.

విధేయత అనునది లేకపోతే అధికారం లేదు. భార్య విధేయత చూపుటకును, చూపకపోవుటకును ఎన్నిక చేసుకొనే అవకాశం కలిగియుందని పేతురు మాటలను అర్థం చేసుకోవచ్చు. నాకు తెలిసి కొన్ని గృహాలలో స్త్రీలకు ఆవిధంగా ఎంచుకొనే అవకాశం లేదు. ఆమె ఆయనకు లోబడియుండును లేదా అతనిని న్యాయాలయానికి తీసుకొని వెళ్ళును. విధేయతను కోరుకొనే భార్యను కలిగియుండు పురుషుడు దీవించబడినవాడు. అందుకే పేతురు భార్యకు, "లోబడియుండుడి" అని చెప్పినప్పుడు, "మీ పురుషులను మీ కుటుంబానికి యజమానునిగా ఉండనివ్వుడి" అని ఆయన చెప్పుచున్నాడు. ఎప్పుడైతే ఒకని భార్య తన భర్త యజమానుడుగా ఉండలేడు అని నిర్ధరించుకొంటుందో, క్రైస్తవుడుగా ఆ పురుషుడు యజమానుడుగా ఉండటానికి కష్టపడతాడు.

ప్రభుత్వానికి, యజమానులకు లేదా భర్తలకు లోబడియుండుట అనేది ఏదైనా ఆయా క్రమంలో ఇవ్వబడిన పాత్రను అంగీకరించుటయగును. ఒకని విలువను, తెలివితేటలను మరియు సామర్థ్యాలను నిర్ధరించువాటికి అది చాలా దూరం. భార్య భర్తకు లోబడి యుండాలని పేతురు చెప్పెను. భర్త క్రైస్తవుడు కాదని భావించబడింది. ఏ విధంగానైతే క్రైస్తవుల మంచి పనులు, లోబడియుండిన ప్రవర్తన, అన్యజనులను దేవుని మహిమపరచునట్లు చేయునో (2:12), అజ్ఞానుల నోరు మూయించునో (2:15), అటువలె స్త్రీల విధేయత గలిగిన ప్రవర్తన యొక్క ప్రభావం వారి భర్తలను క్రీస్తు కొరకు గెలుచుటకై యుండును. ఇట్టిది పేతురు పత్రిక చదువుతున్న క్రైస్తవుల మధ్య జరుగుతున్న కంటికి కనబడు సత్యం. ఆ రోజులలోవలె, నేడు కూడ, స్త్రీలు పురుషుల కంటే ఎక్కువగా తమ హృదయాలను దేవుని ప్రేమ సందేశానికి మరియు కృపకు తెరచిరి. అనేక మంది పురుషులు పరలోకంలో నిత్యాత్వాన్ని ఆనందిస్తారు అనటంలో సందేహం లేదు. ఎందుకంటే వారు వారి భార్యల విధేయతగల నడవడిలో క్రైస్తవ జీవితం యొక్క ఫలాలను చూచియున్నారు.

**పవిత్రత**

భర్తలపై భార్యల యొక్క ప్రభావం 3:2లో వివరించబడినది: "వారు భయముతో కూడిన మీ పవిత్ర ప్రవర్తన చూచి." భార్యలు జీవించు విధానమును పేతురు వివరించెను. NIVలో యిలా వ్రాయబడినది, "మీ జీవితముల పవిత్ర ప్రవర్తన ... చూసినప్పుడు" పవిత్ర జీవితం అనగా అసభ్యత మరియు అక్రమమైన ప్రవర్తనను సూచించు సూచనల నుండి విమోచింపబడినది. పురుషులు తమను ప్రేమించు స్త్రీలను అసాధ్యమైన మంచితనము యొక్క

గొప్ప స్థితికి ఎత్తాలని కోరుకుంటారు, బహుశ యిది సరైనది కాదు. వారి భార్యలలోను, తల్లులలోను మరియు సహోదరిలలోను సద్గుణములను మరియు పవిత్ర ప్రవర్తనను చూడాలనుకొంటారు. కావాలంటే దీనిని పురుషదురహంకారము అనవచ్చు. కాని పురుషుడు ఒక స్త్రీని అనగా ఎవరైతే ఆమె ఆకర్షణను మరియు అన్యోన్యతను ఆ పురుషుని కొరకు అనగా ఎవరైతే ఆమెతో జీవితాన్ని పంచుకుంటారో వారి కొరకు వాటిని భద్రపరుస్తుందో ఆమెను గౌరవించుట వాస్తవము.

అల్లెన్‌బ్లూమ్ అను యూనివర్సిటి ఆఫ్ చికాగోలో మానవీయ శాస్త్రమును బోధించు ప్రొఫెసర్ కొన్ని సంవత్సరాల క్రితం బాగా అమ్ముడుపోయిన తన రచనలలో ఒక దానిలో ఇలా కామెంట్ చేసాడు:

> వింతైన విషయం ఏమిటంటే, విసిగిన మరియు బుద్ధిహీనులైన కోపంతో అక్రమముగా ప్రవర్తించు తల్లి, తండ్రి తమ కుమార్తెలకు బోధించేది – "నీవు ఆయనకు కావలసినవాటిని చాలా సులభముగా యిస్తే, ఆయన నిన్ను గౌరవించడు లేదా పెళ్ళి చేసుకోడు" – ఇది ఈ ప్రస్తుత పరిస్థితులలో చాలా నిజమైన మరియు చాలా విమర్శనాత్మకమైన విశ్లేషణగా మారింది.[1]

ఇది "విసిగిన లేదా బుద్ధిలేని" బోధ అయినప్పటికి లేదా కానప్పటికి ప్రశ్నించబడ వచ్చును. స్త్రీలు పవిత్ర జీవితము జీవించుటనుండి తప్పిపోయినప్పుడు వారు నష్టపోదురని గ్రహించుట ఎంతో ఆసక్తికరమైనది. భార్య తన పవిత్రమైన జీవితమును బట్టి తన భర్త యొక్క సన్మానమును మరియు ప్రశంసను గెలుచుకొనును.

**భక్తి**

భార్య యొక్క "భక్తి" అవిధేయుడైన భర్తను క్రీస్తు వద్దకు నడిపిస్తుంది. 2వ వచనములో గ్రీకుపదము గౌరవముతో కూడినదిగా తర్జుమా చేయబడినది (NIVనందు "భక్తి") అక్షరార్థంగా "భయపడు," కాని భయమనగా భక్తితో మరియు లోబడి దేవుని ముందు నిలుచుటను ఉద్దేశించినది. "భక్తి" అనునది భార్య కావాలని అనుకున్నప్పుడు చలింపచేసి వద్దనుకున్నప్పుడు ఆపివేయు లక్షణము వంటిది కాదు. ఎపుడైతే ఆమె తన గది అరలో ఆదివారము వేసుకొను బట్టలతో దయను, శ్రమను, ఆలోచనను ఆరవేస్తుందో అప్పుడు భక్తి వివాదాంశము. దేవుని యందలి భయము, భాషలోను, జాలిలోను, ప్రార్థనలోను మరియు క్రైస్తవదాతృత్వములోను, ప్రత్యక్షమగును. ఇట్టిది భార్య వ్యక్తిగత బహిరంగ జీవితంలో ప్రదర్శించును.

**అంతరంగ అలంకారము**

"జడలు అల్లుకొనుటయు, బంగారునగలు పెట్టుకొనుటయు, వస్త్రములు ధరించుకొనుటయును వెలుపటి అలంకారముగా ఉండక" (3:3) అని పేతురు వ్రాస్తున్నప్పుడు ఆయన స్త్రీలు తలదువ్వుకోవలదని, నగలు ధరించరాదని సిఫారసు చేయలేదు, కాని ఆయన స్త్రీను సమతౌల్యం మరియు దూరదృష్టి వైపుకు నడుచులాగున పురికొల్పుతున్నాడు. శుభ్రముగా మరియు ఆకర్షణీయముగా ఉండుట ఆశించదగినది. కానీ దుస్తులు ధరించటానికీ, నగలు వేసుకొనుటకును, "తలదువ్వుకొనుటకు" అనుకూలంగా ఉండుటకై "సాధువైనట్టియు,

మృదువైనట్టియునైన” ఆత్మ యొక్క అక్షయ గుణములను నిర్లక్ష్యం చేయటం ఆత్మహత్యగా ఉండును. భార్య భర్తతో చేసిన అభ్యర్థనలద్వారా అనేక విషయాలను తెలియబరచును. ఒకవేళ ఆమె చేసిన ఆ అభ్యర్థన భౌతికమైనదైతే ఆమె దేవుని వైపు అతని హృదయాన్ని త్రిప్పలేదు. అది ఆమెలోని క్రీస్తును పోలిన వ్యక్తిత్వాలైన సాధువైనట్టియు, మృదువైనట్టియునైన అంతరంగము, భక్తి మరియు పవిత్రతలు శాశ్వతమైన ప్రభావం కలిగియుంటుంది.

పేతురు, భర్తను క్రీస్తుకు విధేయుడుగా చేయు భాధ్యతను భార్య యొక్క భుజాలపై పెట్టుటలేదు అని అర్థం చేసుకోవటంలో జాగ్రత్త వహించాలి. కొంతమంది భర్తలు చాలా దుర్మార్గులు, మరియు అలక్ష్యం చేయువారును, కావున వారు భార్యలు చేయునది ఏదియు వారిలో మార్పును తేలేదు. పేతురు స్త్రీలను బాధ్యులుగా చేయుట లేదు. శ్రద్ధగల స్త్రీలు మరియు దైవభక్తి కలవారు తమ భర్తలకు తమ విశ్వాసములోను, నిరీక్షణలోను భాగమును పంచాలి అని అనుకుంటారు. ఆ ఉద్దేశము కొరకు ఆయన తన సూచనలు అందించెను.

పేతురు అసాధారణమైన మొత్తం మంచిదైన తీర్పు కొరకు ఓపికతో కూడిన సహింపును మరియు దయను, మంచితనమును, కలిగియుండుటకు పిలుపు నిచ్చెను. వివేచన, మంచితీర్పు, మరియు సూక్ష్మబుద్ధి కలిగిన, తెలివైన, ఆధారపడదగిన భార్యను అభినందించ టంలో పేతురు ఒంటరివాడు కాడు. కానీ అలెగ్జాండర్ పోప్ అనువారు ఇలా వ్రాశాడు,

> ఆమె తన భర్త చల్లబడనంత వరకు ఎప్పుడు సమాధానమివ్వదు లేదా ఆమె అతనిని పరిపాలిస్తే,
> ఆమె పరిపాలించుచున్నట్టు ఎన్నడును కనపడనివ్వదు; ఆమె నవ్వుతూ అంగీకరించును,
> అప్పగించుకొనును, ఆమె లోబడినప్పుడు ఎంతో ఎక్కువగా సంతోషించును.

ఆయన అభిప్రాయము, పేతురు యొక్క అభిప్రాయము నుండి ఇంతవరకు తొలగించబడలేదు.

## పూర్వము దైవభక్తి గల స్త్రీల మాదిరి (3:5, 6)

మాదిరి యొక్క శక్తి ఎంతటిదో పేతురుకు తెలుసు. పేతురు ఎవరి యెడలైతే యజమానులు సరిగా ప్రవర్తించరో, అనగా బాధకు గురిచేస్తూ శోధింపబడుచున్న, మరియు ఊరకయే కోపపడు తమ యజమానుల నుండి దూషణను స్వీకరిస్తున్న బానిసలకు సూచనలిస్తూ క్రీస్తు మాదిరిని వారికి విన్నవించెను. క్రీస్తు అన్యాయముగా శ్రమపొందెను. క్రీస్తు మాదిరి ఏవిధంగానైతే పేతురు ద్వారా బానిసలకు సూచింపబడుతుందో, అదే విధంగా పాతనిబంధన కాలపు పరిశుద్ధ స్త్రీలైన ఆ భార్యలను సూచించడమైనది. వారు తమను తాము మృదువైన మరియు సాధువైన ఆత్మతో అలంకరించుకున్నారని పేతురు చెప్పాడు. వారి నిరీక్షణను దేవుని యందు ఉంచిరి. ఈ విధంగా తమను తాము అందంగా మలచుకొనిరి. మరొక విధంగా చెప్పాలంటే వారు నగలలోను, బట్టలలోను, జడలు అల్లుకొనుటలోను తమ అందమును వెతుకుకొనలేదు.

దైవభక్తి గల స్త్రీలను గూర్చి చెప్పడానికి వాస్తవంగా బైబిల్ చాలా ఎక్కువ విషయాలనే కలిగియుంది. శారా, రిబ్కా, లేయా, మరియు రాహేలు. వీరందరు తమ భర్తల సంచార జీవితమును పంచుకొని, దేవుని యొక్క వాగ్దానాలపై ఆనుకొని జీవించిరి. KJVలోని హెబ్రీయులకు 11:11 యొక్క అభిప్రాయాన్ని కొంతమంది వాదిస్తారు. వేరువేరు తర్జుమాలలోని

వేరువేరు చదువు విధానాలు వాక్య సంబంధమైన తేడాలకు దారి తీసినప్పటికీ విశ్వాసమును బట్టి శారాయు వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడని యెంచుకొనెను. గనుక తాను "వయస్సు గతించినదైనను గర్భము ధరించుటకు శక్తి పొందెను" (హెబ్రీయులు 11:11), శారా తరువాత, రిబ్కా వాగ్దాన సంతానమైన యాకోబునకు సహకరించెను. అనగా వారి పితరులు జన్మించిన దేశమును వదలి కానానుకు వెళ్ళవలసినదని నిశ్చయించుకొనినప్పుడు, యాకోబు భార్యలు వాని తండ్రి కంటే ఎక్కువగా యాకోబునకు సహకరించిరి (ఆదికాండము 31:14-17).

మిరియాము, మోషే సహోదరి, అహరోనుతో కూడ కలిసి ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి విమోచింపబడినప్పుడు నాయకత్వం వహించిరి. రాహాబు జెరికో పట్టణపు వేశ్య, వేగులవారు కానాను దేశంలోనికి ప్రవేశించినప్పుడు ఇశ్రాయేలీయులకు సహకరించెను. ఆమె పేరు విశ్వాసుల పట్టిలో మాత్రమే కాక (హెబ్రీయులకు 11:31), యేసు వంశావళిలో కూడ ఆమె పేరును చూడగలం (మత్తయి 1:5). న్యాయాధిపతులలో దెబోరా ప్రసిద్ధిచెందినది, న్యాయాధిపతులు 5లో ఆమె పాట పాత నిబంధనలలోని సాహిత్యంలో అత్యంత మనోహరమైనది. రూతు మరియు నయోమిల ప్రేమ-భక్తి, అబీగయీలు యొక్క దూరదృష్టి మరియు వివేకము (1 సమూయేలు 25), ఎస్తేరు యొక్క ధైర్యం, నమ్మకము పాత నిబంధన గ్రంథములో దేవుడు తన ప్రజలతో కలిగిన సంబంధమును గూర్చిన చరిత్రలో వీరందరు భాగము కలిగియున్నారు.

విశ్వాసులైన సమర్పణ గల స్త్రీల వృత్తాంతములు పాత నిబంధనతోనే ఆగిపోలేదు. మరియ మరియు ఎలిజబెత్ నుండి దోర్కా మరియు ప్రిస్కిల్లా వరకు దైవభక్తి గలిగిన స్త్రీల యొక్క విశ్వాసము మరియు క్రియలు క్రొత్త నిబంధన గ్రంథమందు కొనసాగుతూ వచ్చాయి. "అటువలె పూర్వము దేవుని ఆశ్రయించిన పరిశుద్ధ స్త్రీలును తమ స్వపురుషులకు లోబడి యుండుట చేత తమ్మును తాము అలంకరించుకొనిరి" అని పేతురు చెప్పినప్పుడు క్రైస్తవుల భార్యల ఎదుట బలమైన విశ్వాస సేనలను పేతురు హెచ్చించాడు (3:5).

ఈ పరిశుద్ధ స్త్రీలు తమ భర్తలకు లోబడియుండుట వారి విశ్వాసమును నమోదు చేసుకొనుటలో భాగం. ఉచితంగా విధేయత చూపుట అనునది అవమానము కాదు. శారా తన భర్తను గౌరవించుటకై ఎంతో దూరం వెళ్ళింది. ఎప్పుడైతే క్రైస్తవ స్త్రీలు తమ భర్తలకు లోబడుతారో వారు విశ్వాసము కలిగిన శారావంటి స్త్రీలకు కుమార్తెలగుదురు.

### పురుషత్వము యొక్క పరిగణము మరియు సన్మానము (3:7)

బైబిల్‌లోని సూచనలను సరైన విధానంలో ఉపయోగించినప్పుడు, అవి హృదయాలను అన్వేషించి, చదువు వారి జీవితాలను రూపుదిద్దును. ఎప్పుడైతే ఒకరు వాక్యమును వేలెత్తి చూపుటకో, చిన్నబుచ్చుటకో, మరియు నిందించుటకు ఉపయోగిస్తారో అప్పుడు ఏదో ఒకటి భయంకరమైన వంకరగా మారును. అనగా తప్పుడు అర్థం వచ్చును. ఇటీవలి కాలంలో నేను ఒక బైబిల్ క్లాసులో ఉన్నాను. అక్కడ యాకోబు 2 పై అనగా విశ్వాసము మరియు క్రియల మధ్య ఉన్న సంబంధముపై చర్చ జరుగుతుంది. ఆ క్లాసులో ఒకరు చాలా నిమిషాలు, ఆ సంఘాన్ని దూషించడానికి తీసుకున్నారు. కారణం ఆ సంఘం ద్వారా ఆమె తన బంధువు ఒకరికి ఒక విధమైన సహాయాన్ని ఆశించింది. కానీ అలా జరగక

పోవటంతో ఆమె తన సమయాన్ని ఇలా దూషించడానికి ఉపయోగించింది. నేను అక్కడ పరిస్థితి తెలుసుకోగలిగాను. దయగలవారు చాలా సహాయం చేస్తారు. వాస్తవంగా దానికై వారు శ్రమపడతారు, దూషింపబడతారు. కానీ ఎటువంటి అభినందనీయమైన ఆదరణ మాటలు పొందరు. చివరికి సంఘము తప్పిపోయినప్పటికి (మానవ నిర్మితాలైన కొన్ని సంఘాలు కొన్నిసార్లు తప్పిపోవును), బైబిల్ పరమైన ఉపదేశములు వేలెత్తి చూపుటకై కాదు. ప్రతిఒక్కరు తనకుతాను అన్వయించుకోవలసిన సూచనలివి. "ఎవరు నన్ను తప్పించారు" అనునది ప్రశ్నకాదు. కానీ "ఎక్కడ నేను తప్పిపోయాను, ఏవిధంగా ఈ సూచనలు నాకు దేవుని పనిలో మరింత ఉపయోగకరమైన దాసునిగా వుండుటకు సహాయపడగలదనేది ప్రశ్న?"

భార్య భర్తలు 3:1-7 వాక్యములను స్వయం పరిశీలనతో చదువవలసినవారై యున్నారు. 3:1-6 వాక్యములు స్త్రీ తన వంతుగా చదువవలసినదైయుండి, అపొస్తలుల సూచనలను అనుసరించి తను ఇంకా ఎలా తన జీవితమును దైవభక్తిగలదిగా చేసుకొనగలదో ప్రశ్నించుకొనవలసినదైయున్నది. 3:7 భాగము పురుషుడు తన భాగముగా చదువవలసినవాడై యుండి, తన యొక్క క్రియలు అపొస్తలుల సూచనలను అనుసరించి భర్తలు ఉండవలసిన విధానాన్ని పోలియున్నావో లేదో తనకు తాను ప్రశ్నించుకోవలసినవాడై యున్నాడు. ఒకవేళ మొదటి వచనాలను పురుషుడు తన భార్యను నిందించడానికి ఉపయోగించిన లేదా 7వ వచనాన్ని ఆమె ఆయనే అసలైన సమస్య అని చూపుటకై ఉపయోగిస్తే వాక్యభాగమును దుర్వినియోగపరిచినట్టే. తుట్టతుదకు ఆమె అంత కష్టంగా ఉన్నప్పుడు ఆయన ఎలా ఒక మంచి భర్తగా ఉండగలడు. అటువంటి నిందార్హుడైన చెడ్డ వానితో జీవించాల్సి వచ్చినప్పుడు ఆమె ఎలా ఓ మంచి భార్యగా ఉండగలదు. అటువంటి చాతుర్యముల వలన తెలియవచ్చిన విషయమేమంటే, అందరు నష్టపోవుదురు.

అపొస్తలులచే సూచించబడిన విధంగా ఒక భర్త తన భార్య యెడల ప్రవర్తించు విధానాలను మూడు తీరులుగా క్లుప్తపరచవచ్చును. పేతురు చాలా కొద్దిశాతం మాత్రమే భార్యల యెడల భర్తల భాధ్యతలను నివేదించారు. కానీ వాటిలో ఉన్నటువంటి లక్షణములలో భర్త తన్నుతాను సరిచూచుకున్నప్పుడు తాను మృదువైన భర్తగా మారును.

**పరిగణలోనికి తీసుకొనుట**

నేను స్థానిక బుక్‌షాపులో పుస్తకములు వెతుకుతూ ఆనందిస్తాను. నేను కొన్నిసార్లు "మనస్తత్వశాస్త్రము" అనగా వివాహము మరియు కుటుంబ సంబంధాలతో సంబంధం గలిగిన ఈ పుస్తకాలున్న భాగానికి వెళ్తా! వాస్తవంగా ఇన్ని రకాల పుస్తకాలు ప్రచురించడం ఆశ్చర్యం. ప్రతివాని విజయానికి వారిదైన సూత్రము ఉంటుంది. సెక్స్ పుస్తకాలు డజన్‌లుగా ప్రింట్ చేయబడివుంటాయి. బహుశ అవే ఎక్కువగా అమ్ముడుపోయే పుస్తకాలు కావచ్చు. కానీ ఈ పుస్తకాలన్నింటిలో, సభలతో, చైతన్య సదస్సులతో మొదలగువాటిలో ఎందుకు కొందరు మాత్రమే పరిపక్వత గలిగి మరియు మంచి జ్ఞానము, స్థిరమైన, పరస్పర సంతృప్తికరమైన దాంపత్యాన్ని ఏర్పరచుకో గలుగుతున్నారు. తప్పిపోయిన వివాహాలలో తప్పిపోయిన అంశముగా నేను అనుమానిస్తున్నదేమిటో నేను చెప్పగలను: "పరిగణించుట." పరిగణించబడులాగున చేయు సాధ్యమైన అవకాశములను ఏ సూత్రము పూర్తిగా కవర్ చేయలేదు.

క్లుప్తంగా భార్య భర్తకై కలిగియుండవలసిన పరిగణ ఏమనగా: "ఆమె నీకు ఏదైతే

చేయునో అలాగే ఆమెకు చేయవలెను." పరిగణించడం అనగా ఆమెకొరకు ఆలోచించడం, ఆమె పుట్టిన రోజు జ్ఞాపకం ఉంచుకొని పూలు పంపుట, ఇంటిలోని చెత్తచెదారం తీసివేయుట, వారి ఫిర్యాదులు వినుట, వారి తప్పిదములను లక్ష్యపెట్టకుండుట, తరచూ చేసే పనులలో సహాయపడుట, అనేకమైన పనులలో సహాయం చేయుట, ఆమెను లక్ష్యపెట్టడం అంటే కొన్నిసార్లు తమ భార్యల ఇష్టానికి లోబడుట కూడా.

**గౌరవించుట**

చాలా సందర్భాలలో ఇరా నార్త్ బలమైన గృహ జీవితాన్ని పదిలపరచుకోడానికి ఆచరించ వలసిన విధానాన్ని గురించి మాట్లాడిన దానిని విన్నాను. ఆయన ఇలా చెప్తారు: "తండ్రులారా, మీరు మీ పిల్లలకు ఇవ్వగలిగే విలువైన బహుమానం ఏమిటో తెలుసా? వారి తల్లులను ప్రేమించుట! మీ పూర్ణ హృదయంతో ఆమెను ప్రేమించుడి." ఆయన చెప్పినది సరైనదని నేను నమ్ముచున్నాను. మీరు ప్రేమించిన వారి యెడల మరియు మీరు శారీరకంగా కోరుకొనే వారి యెడల ప్రత్యేకత కనపరచుడి. మీరు ప్రేమించు వారిని మీరు గౌరవిస్తారు కూడా. భార్యను గౌరవించడం అంటే ఆమె ఉద్దేశాలకు విలువనివ్వటం, మరియు ఆమె సలహాల కొరకు ఎదురుచూడటము. ఆమె మంచిదని, యోగ్యురాలని మరియు దయగల మనిషి అని తెలుపుటకు వచ్చినప్పుడు ఆమెను అభినందిస్తూ ఆమెకు సహకరిస్తూ ఉండవలెను. భార్యను గౌరవించటం అంటే ఆర్థికపరమైన ప్రణాళికలను ఆమెతో కలిసిచేయటం మరియు మీరు ఎక్కువసేపు పనిచేయవలసి వచ్చినప్పుడు ఆమెకు ఆ విషయం తెలపడం, మీ వ్యక్తిగత సమస్యలను ఆమెతో చర్చించడం. గౌరవంగా ఉండటమంటే ఆలోచన పూర్వకంగా మరియు దయను కలిగి యుండటం.

**భాగస్వామ్యం**

భర్త భార్యను భాగస్వామిగా పరిగణించాలి అని పేతురు చెప్పాడు. ("ఘటము," 7వ వచనము) మరియు "జీవమను కృపావరములో" ఆమెను సహవాసురాలిగా పరిగణించటం. నన్ను తప్పుగా అనుకోకపోతే "భాగస్వామి" (NIV) అను పదమునకు ఈ సందర్భంలో స్నేహం అన్న అర్థాన్ని కూడా చెప్పవచ్చు. భాగస్వాములు స్నేహితులు. భాగస్వామ్యులు బాధ్యతలు పంచుకొనుటయును మరియు ఒకరికొకరు సహకరించుకోవటమును అనేది వాస్తవం. కష్టసుఖాలు కలిసివస్తాయి, కలిసిపోతాయి. ఆత్మీయంగా, ఓర్పుగా నిలిపే స్నేహంతో సహచర్యం శాశ్వతంగా నిలుస్తుంది. భర్తలు తమ భార్యలను జీవన భాగస్వాములుగా స్వీకరించాలి.

లైంగిక సంబంధాలు ("సెక్స్") అను మాటను ఒక్కసారి కూడా ఉపయోగించకుండా, దృఢమైన, స్థిరమైన వివాహాలను మరియు కుటుంబాలను నిలుపుకోడానికి పేతురు గొప్ప సూచనలు ఇవ్వడం అద్భుతమైన విషయం. స్త్రీ పురుషుల మధ్య లైంగిక సంబంధాలు ముఖ్యమైనవి. కానీ తాను చెప్పిన అధిక జాగ్రత్తల కంటే లైంగిక సంబంధాలు ప్రాముఖ్యత లేనివిగా చూశాడు.

**ముగింపు**

ప్రతివారు తమ కోరికలను తీర్చుకొనుటకు అత్యాశతో నిండినవారిలో అమెరికా సమాజం

క్షీణించకుండా ఉండాలంటే, దేవుని పిల్లలు మార్గమును చూపవలసిన వారైయున్నారు. స్థిరమైన, వృద్ధి కలిగిన సమాజ నిర్మాణానికి, కావలసిన ప్రారంభ విషయం పరిగణించుట, మరియు గౌరవించుట అను వాటిపై భద్రత కలిగిన కుటుంబాలను బలపరచడం. ఈ మధ్య కాలంలో కుటుంబానికి సహకరించటం గూర్చిన చాలా వాక్యాలు వింటున్నాము. అయినప్పటికి కలిసికట్టుగా కలిసి, ఒక ఆరోగ్యకరమైన సమాజం సహించలేనంతగా కుటుంబాన్ని బలహీనపరుస్తాము. వాస్తవానికి, విడాకుల శాతం తగ్గలేదు. ఒంటరి తల్లితో లేదా తండ్రితో నివసించు పిల్లల సంఖ్య క్షీణించలేదు. వైవాహిక సంబంధమైన సలహా కేంద్రాలకు వినియోగదారుల రాక లేకుండా లేదు. 20వ శతాబ్దములో గృహము చాలా భయంకరమైన ఒత్తిడికిలోనైయుంది. గృహము యొక్క భద్రత మరియు సమీపత్వములు విలాసములపై ఆసక్తి గల వ్యక్తిత్వము కొరకు నష్టపరచబడుతున్నాయి. ఒకడు కేవలం రేపు అనునది ఏమి తీసుకొని వస్తుందని ఆశ్చర్యపడగలడు. క్రైస్తవులు ఆచరించుటకు సూచించిన పేతురు సలహాలు సహచర్యం యొక్క ముఖ్య సూత్రాలు.

---

సూచన

[1]Allan Bloom, *The Closing of the American Mind* (New York: Simon and Schuster, 1987), 132.